అసంకల్పిత ప్రతీకార చర్య, ప్రతిక్రియ చాపం

1. అసంకల్పిత ప్రతీకార చర్యలో జ్ఞాననాడి సమాచారాన్ని వెన్నుపాములోని _____ కణాలకు చేరవేస్తుంది.
2. ఉద్దీపనాల సమాచారాన్ని వెన్నుపాములోని _____ విశ్లేషిస్తాయి.
3. ఆకస్మికంగా, మనకు తెలియకుండా జరిగి, ఆపద నుంచి రక్షించే చర్యలను _____ చర్యలంటారు.
4. వేగంగా, వెంటనే, స్వయంగా, అప్రయత్నంగా శరీరం చూపించే చర్యలను _____ అంటారు.
5. ప్రతీకార చర్యను చూపించే నిర్మాణ, క్రియాత్మక యూనిట్‌ని _____ అంటారు.
6. అసంకల్పిత ప్రతీకార చర్యలో,గ్రాహకం నుంచి ఉద్దీపనాలు _____ కి చేరుతాయి.
7. మధ్యస్థ నాడీ కణాలు లేదా అసోసియేషన్ నాడీకణాలు _____ లో ఉంటాయి.
8. మధ్యస్థ నాడీ కణాలు _____ చర్యలలో ప్రముఖ పాత్ర వహిస్తాయి.
9. అసంకల్పిత ప్రతీకారచర్యలో వెన్నుపాము నుంచి _____ సమాచారాన్ని _____ అంగానికి చేరవేస్తుంది.
10. నిబంధన సహిత ప్రతిచర్యలపై _____ అనే రష్యా శాస్త్రవేత్త పరిశీలనలు జరిపారు.
11. మన జాతీయ గీతాన్ని వినగానే, మనం లేచి నిలబడటం ఒక _____ చర్య.
12. అసంకల్పిత ప్రతీకార చర్యలు నాడీ మండలంలోని _____ ఆధీనంలో ఉంటాయి.
13. అసంకల్పిత ప్రతీకార చర్య చాపంలో సమాచారాన్ని విశ్లేషించి, ప్రచోధనలను ఉత్పత్తి చేసే కణాలు _____.
14. వెన్నుపాము నుంచి సమాచారాన్ని గ్రహించి ప్రతి చర్యలను అమలు జరిపేది _____.
15. 1990 నుంచి 2000 సంవత్సరం వరకు గల దశాబ్దాన్ని _____ అంటారు.
16. శరీరం మొత్తం బరువులో మెదడు బరువు సుమారు _____.
17. శరీరంలో కవిత్వం మొదలైన వాటిని ఆనందించే సౌందర్యోపాసన శక్తి గల అంగం _____.
18. సమస్యలను విశ్లేషించడంలో తోడ్పడే మెదడు భాగం _____.
19. మానవుని మెదడులో సమారు _____ బిలియన్లకు పైగా నాడీకణాలుంటాయి.
20. మానవుడు తీసుకొనే మొత్తం ఆక్సిజన్‌లో _____ శాతాన్ని మెదడు వినియోగించుకుంటుంది.
21. వేడి వస్తువును తాకినప్పుడు చేతిని వెనక్కు తీసుకోవడం _____ చర్య.
22. వారసత్వంగా సంక్రమించే చర్యలు _____.
23. వారసత్వంగా సంక్రమించని చర్యలు _____.
24. ఒకే పనిని అనేక సార్లు చేయడం ద్వారా గ్రహించే చర్యలు _____.
25. జంతురాజ్యంలో మానవుని _____ ని అతి క్లిష్టమైన నిర్మాణంగా భావిస్తారు.

జవాబులు

1. మధ్యస్థనాడీ; 2. మధ్యస్థనాడీ కణాలు;3. అసంకల్పిత ప్రతీకార చర్య; 4. అసంకల్పిత ప్రతీకార చర్యలు; 5. ప్రతీకార చర్యా చాపం; 6. వెన్నుపాము; 7. వెన్నుపాము; 8. అసంకల్పిత ప్రతీకారచర్య; 9. చాలకనాడి, నిర్వహక; 10. ఇవాక పావ్‌లోవ్; 11. నిబంధన సహిత; 12. వెన్నుపాము; 13. మధ్యస్థ నాడీకణాలు; 14. నిర్వహక అంగం; 15. మెదడు దశాబ్దం; 16. రెండు శాతం; 17. మెదడు; 18. మస్తిష్కం; 19. 2.6; 20. 20; 21. నిబంధన రహిత ప్రతిచర్య; 22. నిబంధన రహిత ప్రతిచర్యలు; 23. నిబంధన సహిత ప్రతిచర్యలు; 24. నిబంధన సహిత ప్రతిచర్యలు; 25. మెదడు.